# PRESS NOTE

Date: 31.03.2020

మర్కజ్ నుంచి వచ్చిన వారికి, వారి బంధువులకు ఈరోజు 15 మందికి కరోనా వైరస్ పాజిటివ్ గా పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది.

ప్రస్తుతానికి 77 మంది యాక్టివ్ పాజిటివ్ కేసులు వివిధ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్నారు.

మర్కజ్ నుంచి వచ్చిన వారందరూ గాంధీ హాస్పటల్ లో పరీక్ష చేయించుకోవడానికి రావలసిందిగా నిన్న ముఖ్యమంత్రి గారు, వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది.

కరోనా వైరస్ లక్షణాలు ఉన్నవారు వారి బంధువులను కూడా పరీక్షలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

డయాలసిస్, తలసీమియా, సికెల్ సెల్ జబ్బులున్న వారికి రక్తమార్పిడి అవసరమవుతుంది కాబట్టి వీరు ప్రయాణించడానికి వెసులుబాటు కల్పించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. పోలీసులు వీరిని అడ్డుకోవద్దని తెలియజేస్తున్నాం.

గర్భిణీ స్త్రీలకు ఇబ్బందులు లేకుండా మదర్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్లు పనిచేస్తాయి.

కరోనా వైరస్ నియంత్రణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ప్రజలు ఇంట్లోనే ఉండి సహకరించాలని కోరుతున్నాం.

ఈటల రాజేందర్

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.